మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :166 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 13-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## అసలు ప్లాన్ అదేనా!



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి ప్రయాణమయ్యారు. హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరి వెళ్లారు..

మంగళవారం(నవంబర్ 12) సాయంత్రం ఢిల్లీలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్ రేపు బుధవారం ఉదయం నేరుగా మహారాష్ట్రలో జరిగే ముఖ్యమైన సమావేశంలో పాల్గొననున్నారు.మహారాష్ట్రలో కీలక సమావేశం

రేపు(మంగళవారం) మహారాష్ట్రలో మహా అఘాడి నేతలతో ముఖ్యమైన సమావేశం జరగనుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ తరహాలో ప్రచారం నిర్వహించేందుకు వ్యూహాలను సిద్ధం చేయాలని మహా అఘాడి నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ మహారాష్ట్ర పర్యటన ఖరారు అయ్యింది.

తెలంగాణలో విజయవంతమైన ప్రచార విధానాలను మహారాష్ట్రలో కూడా అనుసరించాలని మహా అఘాడి నేతలు నిర్ణయించారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి మహారాష్ట్రలోని మహా అఘాడి కూటమి నేతలకు ప్రచార వ్యూహాలను వివరిస్తారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యాచరణను సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర నేతలకు వివరించనున్నారు.

సీఎం క్రేజ్ ఉపయోగించుకోవాలని నిర్ణయం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి క్రేజ్ మహారాష్ట్రలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు అఘాడీ నేతలు. ఈ మేరకు ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డితో వ్యూహాలపై చర్చిస్తున్నారు. అటు హై కమాండ్ కూడా రేవంత్ సూచనలు తీసుకోవాలని ఆదేశించిందట. దీంతో రేపు మహా వ్యూహాల పై కీలక సమావేశం నిర్వహించి రేవంత్ సూచనలు తీసుకోవాలని ప్లాన్ చేస్తోంది పార్టీ.

## కాంగ్రెస్ పార్టీలో నయా చర్చ..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు కావస్తోంది.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది.. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ లాంటివి అమలు చేసింది.. అంతేకాకుండా.. గ్రూప్ -1 పరీక్ష నిర్వహించడంతోపాటు.. డీఎస్సీ నోటిఫికేషన్ వేసి 11వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్ట్ లు భర్తీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్తోంది.. ఇదంతా బాగానే ఉన్నా.. అమలు అవుతున్న పథకాలను ప్రచారం చేయడంలో విఫలమవుతుందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లోనే జరుగుతుండటం .. చర్చనీయాంశంగా మారింది.. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అమలు చేసిన పథకాలను ప్రచారం చేయడంతో పాటు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు బీఆర్ఎస్ పార్టీ నేతలు.. అలా తాము కూడా ఎందుకు ప్రచారం చేసుకోలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలే విస్మయం వ్యక్తంచేస్తున్నట్లు సమాచారం..ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సోషల్ మీడియా వేదికగాను, బహిరంగంగా విమర్శల దండయాత్ర చేస్తున్నా.. కూడా కాంగ్రెస్‌లో బడా నేతలు మాకెందుకులే మమ్మల్ని కాదు కదా అన్నట్లు సైలెంట్ గా ఉంటూ వస్తున్నారు.. ప్రధానంగా కేటీఆర్, హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా కూడా ప్రభుత్వంలోని పెద్దలు ఎవ్వరూ వాళ్లని ధీటుగా ఎదుర్కోలేకపోతున్నారనే ప్రచారం జరుగుతోంది.. కేవలం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క పొన్నం ప్రభాకర్, అప్పుడప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తప్ప మిగతా మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ స్పందించకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి గుర్రుగా ఉన్నట్టు సమాచారం.. ఇదే విషయం ఇప్పుడు గాంధీభవన్ సర్కిల్ లో చర్చనీయాంశంగా మారింది.

2లో

## ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హృదయాన్ని కదిలించిన అంధ యువకుని పాట..



నమస్తే హైదరాబాద్ : ప్రతి ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది. అది అప్పుడప్పుడు బయటపడుతుంటుంది. అందుకే టాలెంట్ ఎవరి సొత్తు కాదని అంటుంటారు. కొందరి టాలెంట్‌ను చూస్తే ఆశ్చర్యపోయేలా ఉంటుంది. టాలెంట్‌కు అంగవైకల్యం అడ్డుకాదని ఈ యువకుడు నిరూపిస్తున్నాడు. కొందరికి టాలెంట్ ఉన్నప్పటికీ అది బయటపడకుండా లోలోపలే దాచుకుంటున్నారు. అద్భుతమైన టాలెంట్ ఉన్నవారు సోషల్ మీడియా వేదికగా ప్రూ చేసుకుంటారు. సోషల్ మీడియా అనేది అలాంటి వారికి మంచి వేదిగా మారుతోంది. ఈ సోషల్ మీడియా వేదికగా ఎందరో తమ టాలెంట్‌ను బయటపెట్టుకుంటున్నారు. అంగవైకల్యం ఉన్న వారు కూడా తమ టాలెంట్‌తో అందరిని ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు. తాజాగా తెలంగాణ ఆర్టీసీ బస్సులో ఓ యువకుడు కళ్లు లేకపోయినా అద్భుతమైన పాటలో అందరికి ఆకట్టుకున్నాడు.అంధుడైనప్పటికీ పాటతో అందరిని కట్టిపడేశాడు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ అయ్యింది. అయితే ఈ అంధ యువకుడు పాడిన పాట తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కంట పడింది. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సజ్జనార్ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నాడు. ఆ యువకుడికి ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణిని కోరారు. వివరాల్లోకి వెళితే.. ఓ అంధ యువకుడు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నాడు. అతనికి చూపు లేదు. కానీ అతనికి అద్భుతమైన గొంతు ఉంది. ఆ గొంతులో అధ్భుతమైన మాధుర్యం ఉంది. కళ్లు లేని ఆ యువకుడు శ్రీ ఆంజనేయం సినిమాలోని రామ రామ రఘురామ పాట పాడుతూ అందరి హృదయాలను గెలుచుకున్నాడు. అతని పాటను విన్న ప్రయాణికులు సైతం చప్పట్లతో అతన్ని అభినందించారు.

## గ్లోబల్ లీడర్ ఆయనే..



నమస్తే హైదరాబాద్ : నరేంద్ర దామోదరదాస్ మోదీ.. ప్రధాని మోదీ గురించి మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. సామాన్య కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఎదిగారు. ఆయన రాజకీయ ప్రస్తానం గురించి ఎంత చెప్పినా తక్కువే.. మూడు సార్లు ముఖ్యమంత్రిగా.. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవుల్ని నిర్వహించిన ప్రధాని మోదీకి ప్రపంచవ్యాప్తంగా కూడా మంచి క్రేజ్ ఉంది.. గ్లోబల్ టాప్ లీడర్లలో ప్రధాని మోదీ ఒకరు.. ఇంకా, జీ20 అయినా.. బ్రిక్స్ అయినా.. కాప్ 29 అయినా.. వేదిక ఏదైనా భారత్ పేరు మారుమోగాల్సిందే.. ఇలా అంతర్జాతీయ వేదికలపై భారత్ పేరు మార్మోగడానికి ప్రధాన కారణం.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే.. ఎవరితోనైనా.. ఏదేశంతోనైనా చర్చలు జరపగల సమర్థ నేతగా ప్రధాని మోదీ ఎదిగారు.. అంతేకాకుండా.. భారత్ నిర్ణయాలను కూడా స్పష్టంగా తెలియజేస్తున్నారు. దీంతోపాటు.. శాంతి సామరస్యాన్ని కొనసాగించేందుకు భారత్ ఎల్లప్పుడూ ముందంజలోనే ఉందని చాటిచెబుతున్నారు. ఈ తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నోబెల్ శాంతి బహుమతికి అర్హుడంటూ ఓ ఇన్వెస్టర్ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది..ప్రపంచ వేదికపై రాజకీయ రంగానికి సంబంధించిన అన్ని వర్గాలతోనూ చర్చలు జరపగల సమర్థుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని.. ఆయన కృషికి గానూ నోబెల్ శాంతి బహుమతికి అర్హుడని ప్రముఖ పెట్టుబడిదారుడు, బియస్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ %బాభ్రా% వ్యవస్థాపకుడు మార్క్ మోబియస్ మంగళవారం పేర్కొన్నారు.

## అక్కడామె.. ఇక్కడ ఈమె..



నమస్తే హైదరాబాద్ : ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ ఆ ఇద్దరు మహిళ అఫీసర్ల గురించే..! మాములుగా ఇద్దరు వేరు వేరుగా పోస్టింగ్‌లో ఉంటేనే వార్తల్లో ఉంటారు. అలాంటిది ఇద్దరు ఒకే పోస్టింగ్‌లో ఉంటే అసలు ఆ టాపిక్ ఇంకా జనాల నోళ్లలలో కిచిడి అయిపోదు..! ఇప్పుడు అలానే ఉంది తెలుగు రాష్ట్రాల్లోని ఆ ఇద్దరు మహిళ సినియర్ ఐఏఎస్‌ల గురించి.. ఇంతకఈ ఏమైంది అనుకుంటున్నారా..!స్మితా సబర్వాల్, అమ్రపాలి కాటా ఇద్దరు డైనమిక్ అఫీసర్లు.. ఎక్కడ పని చేసినా తమదైన స్టైల్ లో మార్క్ ను చూపించుకుంటున్నారు. ఎవరి స్టైల్ లో వాళ్లు దూసుకుపోయే వాళ్లే.. తెలంగాణలో ప్రదాన పోస్టుల్లో పని చేసిన వీరిద్దరికీ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. స్మితా సబర్వాల్ 2001 ఆల్ ఇండియా సివిల్ సర్వీసేస్ అధికారి. తెలంగాణ ఏర్పడక ముందు పలు జిల్లాలలో కలెక్టర్‌గా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. మెదక్ కలెక్టర్‌గా పని చేస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఆ తర్వాత సీఎం కేసిఆర్ తన టీంలోకి తీసుకోవడం, ఏకంగా సీఎం సెక్రటరీగా సుదీర్ఘ కాలం పని చేశారు స్మితా. పదేళ్ల పాటు ఆ పోస్ట్ లోనే ఉన్నారు. అయినా ప్రజల్లో తనకంటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్ రావడంతో తనకు అంతగా ప్రాధాన్యత లేని పైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ భాద్యతలు చూస్తున్నారు. అమ్రపాలి సైతం తెలంగాణలో పనిచేశారు. ఆమె బాధ్యతలు నిర్వహించిన ప్రతి చోట తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కలెక్టర్ ఉండాగానే ట్రెక్కింగ్ వెళ్లడం, ట్రెండి థింగ్స్ తో ట్రెండింగ్ అఫీసర్ గా పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత జీహెచ్ఎంసీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారు. కానీ ఆ తర్వాత కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులతో తెలంగాణ నుండి రీలివ్ అయి ఏపీలో జాయిన్ అయ్యారు అమ్రపాలి.

2లో

# కాంగ్రెస్ పార్టీలో నయా చర్చ..

ముఖ్యంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాలకు ఒక్కడే ధీటుగా సమాధానం చెప్తున్నారు.. వేదికలపై కూడా ఆయన మాత్రమే గళం విప్పుతున్నారు.. విమర్శలకు ప్రతివిమర్శలు చేస్తున్నారు. అయితే.. రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనకు సంబంధించి ప్రతిపక్షాలు పనిగట్టుకుని దుష్ప్రచారం ప్రచారం చేస్తున్నప్పటికీ.. ఇటు పార్టీపరంగా వారిని ధీటుగా ఎదుర్కోలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా.. సమర్థవంతమైన విధంగా కౌంటర్ ఇవ్వడం లేదని చర్చ జరుగుతోంది.. ఈ నేపథ్యంలోనే.. ఇటీవల కాలంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కూడా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టడంలో అట్టర్ ప్లాప్ అయిందని సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా క్లాస్ పీకినట్లు సమాచారం.. ఇదిలా ఉంటే త్వరలో జరిగే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీకి తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.. ఇప్పటికైనా ప్రతిపక్షాల విమర్శలను ఇటు ప్రభుత్వ పరంగా అటు పార్టీ పరంగా సమర్థంగా ఎదుర్కొని కాంగ్రెస్ అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీ లతోపాటు కులగణనను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకపోగలిగితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఢోకా లేదని రాజకీయ విశ్లేషకులు, ఆపార్టీలోని పలువురు కీలక నేతలు చెప్తున్నారు. లేదంటే ప్రతిపక్షాలతో ఇబ్బందులు తప్పవని.. అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికలతో పాటు త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నష్టపోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు..

# అక్కడామె.. ఇక్కడ ఈమె..

ఇప్పుడు ఆ ఇద్దరికి ఒకే పోస్టింగ్!

ఇద్దరికీ ఒకే పోస్టింగ్ ఏలా సాధ్యమవుతుంది అని ఆలోచిస్తున్నారా అవును.. ఇద్దరు కూడ సోషల్ మీడియాలో, పబ్లిక్ లో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్నావాళ్లే.. ఇద్దరికి సోషల్ మీడియాలో లక్షల్లో పాలోవర్స్ ఉన్నారు. ఏపీలో రిపోర్ట్ చేసిన అమ్రపాలికి టూరిజం ఎండీగా నియమించింది అక్కడి ప్రభుత్వం. సేమ్ టైంలో తాజా జరిగిన ఐఏఎస్ ల బదిలీల్లో స్మితా సబర్వాల్ కు టూరిజం సెక్రటరీగా భాద్యతలు అప్పజెప్పింది తెలంగాణ సర్కార్. దీంతో నిత్యం ప్రజల్లో, సోషల్ మీడియా యాక్టివ్ గా ఉండే ఇద్దరు అఫీసర్లు సేమ్ భాద్యతలు ఇవ్వడం ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది. తమ ట్రెండీథింక్స్ తో టూరిజాన్ని మరింత పరుగులు పెట్టిస్తారని ఆందురు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఇద్దరు డిస్కషన్ ఇప్పుడు స్టార్ట్ అయింది. టూరిజంలో ఇద్దరు మహిళ అధికారుల పాత్ర ఏలా ఉండబోతుంది అనే క్యూరియాసిటి మొదలైంది. చూడాలి మరీ ఆ ఇద్దరు ఎలా రాణిస్తారో..!

## ఆంజనేయ స్వామికి ఇత్తడి కవచం బహుకరణ



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 12) నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి ఇత్తడి కవచం , శివాలయంలోని శివలింగానికి నాగ కవచం ను అంబటి వీరస్వామి రాజమ్మ దంపతులు బహుకరించారు. వీటి విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాశీ లక్ష్మణ శర్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్ ఇస్తారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన డాక్టర్ మనోజ్ కుమార్



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 16 సంవత్సరం నుండి హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మాదాపురం గ్రామానికి చెందిన ఇస్తారి రాజశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల మెడికల్ ఆఫీసర్ పూజ ఆధ్వర్యంలో, డాక్టర్ మనోజ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, దయామని, భాను, మృతి చెందిన రాజశేఖర్ ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన భార్య కల్పన కొడుకులు శరత్ చంద్ర భరత్ చంద్ర వారిని పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం సిఎంఆర్ఎఫ్

## : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ సాయి నగర్ కు చెందిన మోహన్ నాయక్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.60,000/ – అరవై వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్భంగా మంగళవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆయన నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి లబ్దిదారునికి రూ. 60 వేల చెక్కును అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మంగళవారం పరిశీలించారు. . ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్ రాథోడ్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశారదన్ మహారాజ్ తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయాలి-చిప్పలపల్లి నాగార్జున

నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 12 ) ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకుడు డాక్టర్ విశారదన్ మహారాజు తలపెట్టిన 15 వేల కిలోమీటర్ల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ కోరారు. మంగళవారం నాగారం మండల పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులను ఉద్యోగస్తులను కలిసి కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 5 వ తారీఖున విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే ఐదు అంశాల సాధన లక్ష్యంగా పాదయాత్రను మొదలు పెట్టబోతున్నట్లు తెలిపారు. మహా పాదయాత్రలో అన్ని సంఘాల నాయకులు విద్యావంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు



డి.విజయరామరాజు మహారాజ్,చిప్పలపల్లి సందీప్ మహారాజ్,మందుల సాయి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

## -మాజీ ఎంపిపి కూరం మణివెంకన్న



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 12) ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న

- **వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతాంగం అవస్థలు**
- **ఇండ్ల వద్ద, కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసుకుని ఎదురుచూస్తున్న రైతులు**
- **అకాల వర్షాలకు రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకే మిల్లర్లకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని ఆవేదన**

మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడంబరాలకు కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించినప్పటికీ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రైతుకు ఆరుగాలం పండించిన పంటను కాపాడుకోవడం ఒక ఎత్తు అయితే చేతికొచ్చిన పంటను అమ్ముకోవడం తలకు మించిన భారంగా మారిందని అన్నారు. ఇండ్లు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసుకొని అమ్ముకునేందుకు నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు.అకాల వర్షాలకు రైతులు దిక్కుతోచని స్థితిలో పడి తక్కువ ధరలకే మిల్లర్లకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫిలింనగర్‌లో బ్యాంకు ఉద్యోగిని ఆత్మహత్య!

హైదరాబాద్, నవంబర్ 12: ప్రేమించిన వాడు నిర్లక్ష్యం చేయడాన్ని ఆ యువతి తట్టుకోలేకపోయింది. ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. దీంతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే..జమ్ము- కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా మాలపొర గ్రామానికి చెందిన ఇరామ్ నబీ దార్ (23) అనే యువతి హైదరాబాద్ షేక్‌పేటలోని ఓ ఇంట్లో అద్దెకుంటోంది. ఆమె ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్షన్‌నగర్‌లో బ్యాంక్ ఆఫ్ అమెరికాలో శాంపిల్ ఎగ్జిక్యూషన్ అనలిస్ట్‌గా పనిచేస్తుంది. నవంబర్ 7న ఆమె బాయ్ ఫ్రెండ్ అబ్దుల్ ఫోన్ చేయగా.. ఆమె ఎంతకు లిఫ్ట్ చేయలేదు. బ్యాంకుకు కూడా వెళ్లలేదు. దీంతో బ్యాంకు సిబ్బంది అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు.

# నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు ఇంటింటికి సిపిఎం

– ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)




నమస్తే హైదరాబాద్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభ సందర్భంగా నవంబర్ 15 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సక్రమంగా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు, చిన్న నీటి ప్రాజెక్టులు ఇప్పటివరకు పూర్తికాలేదు, ఒకవైపు మూసి మరోవైపు పరిశ్రమల కాలుష్యం జిల్లాను పట్టిపీడిస్తోంది, మెరుగైన విద్యా వైద్యం అందడం లేదు, పనిచేసే కార్మికులకు కనీస వేతనం రావడం లేదు. చేతివృత్తుదారులు వ్యవసాయ కూలీలు రైతులు అనేక రకాల ఇబ్బందులతో జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15, 16,17 తేదీలలో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు సిపిఎం నాయకత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలకు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి, ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలిస్తూ, ప్రజల వద్దకే నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు శ్రీకారం చుట్టడం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. అదేవిధంగా ప్రజల ఓట్లతో గెలిచిన పాలకులు ప్రజాప్రయోజనాన్ని పక్కకు పెట్టి పరిపాలిస్తున్నారని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై కనీసం చిత్తశుద్ధి లేకుండా పరిపాలన సాగిస్తుందని. అనేక రూపాలలో ప్రజల మీద పరోక్ష దాడిని చేస్తుందని, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసే కుట్ర బిజెపి చేస్తుందని వారు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చారిత్రాత్మకంగా నిర్వహించే సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరుగు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలు మేధావులు పెద్దలు కార్మికులు ప్రజాతంత్ర వాదులు ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ ఇంటింటికి సిపిఎం ను ఆదరించాలని వారు తెలిపారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, గంగాదేవి సైదులు,బండారు నరసింహ, బొల్లు యాదగిరి, బబ్బురు పోశెట్టి, మాయ కృష్ణ, ఎంఎ ఇక్బాల్, దొడ యాదిరెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గుండు వెంకట్నర్సు, గుంటోజు శ్రీనివాసాచారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, గాడి శ్రీనివాస్, సత్యనారాయణ,గోషిక కర్ణకర్, గడ్డం వెంకటేష్, ముత్యాలు, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీ కొత్త ఛైర్మన్ నియామకానికి నోటిఫికేషన్ విడుదల..




హైదరాబాద్, నవంబర్ 12: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఛైర్మన్ పదవికి దరఖాస్తులు ఆహ్వానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. టీజీపీఎస్సీకి ప్రస్తుతం మహేందర్‌రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన పదవీకాలం డిసెంబరు 3వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో మరో ఛైర్మన్‌ను నియమించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. నవంబర్ 20న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. దరఖాస్తు ఫారం, అర్హతలు, ఇతర వివరాలు www.telangana.gov.in వెబ్‌సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించింది. పూర్తిచేసిన దరఖాస్తులను దరఖాస్తు గడువులోగా prlsecy-ser-gpm-gad@telangana.gov.in కు పంపించాలని కోరింది. ప్రభుత్వం నియమించిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి, నేరుగా ఎంపిక చేస్తుందని ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు హిందీ, మరాఠీ మాధ్యమాల ప్రశ్నపత్రాలూ ముద్రణ: ఇంటర్‌బోర్డు

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో హిందీ, మరాఠీ మాధ్యమాల్లో పరీక్షలు రాసే విద్యార్థులకు ఆయా మాధ్యమాల్లో ముద్రించిన ప్రశ్నపత్రాలు ఇవ్వనున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇంటర్‌బోర్డుకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇప్పటివరకు ఆయా మాధ్యమాలకు చెందిన విద్యార్థులకు చేతి రాతతో రాసి ప్రశ్నాపత్రాలను జిరాక్స్ చేసి ఇచ్చేవారు. ప్రతి సంవత్సరం హిందీ మాధ్యమంలో 100 మందిలోపు, మరాఠీ మాధ్యమంలో 300 మందిలోపు విద్యార్థులు పరీక్షలు రాస్తుంటారు. దీంతో ప్రింట్ చేయకుండా చేతిరాతతో కూడిన ప్రశ్నాపత్రాన్నే జారీ చేసేవారు. అయితే ఈ ఏడాది నుంచి వారందరికీ కూడా ముద్రించి ప్రశ్నాపత్రాలను ఇవ్వాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. కన్నడ మాధ్యమంలో 50 మందిలోపు ఉన్నా ఆ ప్రశ్నపత్రాలను ముద్రించే ఇస్తున్నారు. ఈ విధంగానే హిందీ, మరాఠీ ప్రశ్నపత్రాలను కూడా ముద్రించే ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు.

ఇంటర్ బోర్డులో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఇంటర్ విద్యా ఐకాస ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. బోర్డుకు శాశ్వత కార్యదర్శి, పరీక్షల కంట్రోలర్, పరీక్షల విభాగానికి శాశ్వత సంయుక్త కార్యదర్శిలను ఇప్పటి వరకు నియమించలేదని ఆయన తెలిపారు. సాంకేతికత ఇంత అభివృద్ధి చెందినా ఇంకా మాన్యువల్‌గానే ప్రశ్నాపత్రాలను రూపొందిస్తున్నారని, దాంతో తప్పులు దొర్లి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే శాశ్వత అధికారులను నియమించి, బోర్డు కార్యకలాపాలను సజావుగా నడపాలని ఆయన కోరారు.

# ఓరీ దేవుడో ఏం తినేటట్టు లేదు..!



గత కొద్ది రోజులుగా ఫుడ్ సెఫ్టీకి సంబంధించి అనేక షాకింగ్ వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. తినే ఆహారం, తాగే పానీయాలలో క్రిమికీటకాలు కనిపించడం సాధారణ విషయంగా మారింది. ఐస్‌క్రీమ్‌లో పురుగులు, బర్గర్‌లో పురుగులు, సమోసాలో మనిషి వేళ్ళు, కప్ప కళేబరం బయటపడుతున్న సంఘటనలు ప్రజల్ని భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. పాడైపోయిన, కుళ్లిపోయిన, పురుగుల ఆహారాలను ప్రజలకు అందిస్తున్న పలు హోటళ్ళు, రెస్టారెంట్లపై ఎప్పటికప్పుడు, నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అలాంటి వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. అయినా ఇలాంటి కేసులు ఆగే సూచనలు కనిపించడం లేదు. ఇప్పుడు ఓ ప్రముఖ బ్రాండ్‌కు చెందిన బిస్కెట్లలో క్రిములు కనిపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నోయిడాకు చెందిన ఓ యువతి కొనుగోలు చేసిన ఓ బిస్కెట్ ప్యాకెట్‌ను తెరిచి చూడగా అందులో పురుగు సంచరిస్తూ కనిపించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇషికా జైన్ అనే అమ్మాయి సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను షేర్ చేసింది. అందులో ఆమె ఓ ఫేమస్ బ్రాండ్ బిస్కెట్ ప్యాకెట్‌ని తెరిచి చూడగా బిస్కెట్‌లో పురుగు కనిపించిందని ఇషికా చెప్పింది. అనంతరం బిస్కెట్లను తిరిగి ప్యాకెట్‌లో పెట్టి మొబైల్‌లో వీడియో రికార్డ్ చేశారు. వీడియోతో పాటు క్యాప్షన్‌గా ఇషికా ఇలా రాశారు.. ఈ బిస్కెట్ రుచి ఎంత బాగుంటుందో.. దాన్ని తినేముందు అంత జాగ్రత్తగా ఉండాలని రాశారు. ఇంత పెద్ద బ్రాండెడ్ కుకీలు కూడా పురుగులుపట్టి ఉంటే, ఎవరిని నమ్మాలో తెలియటం లేదంటూ ఆమె వాపోయారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలో నల్లకుంట తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బానోతు మోహన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మృతి చెందిన మోహన్ ఇంటి దగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో. కామారెడ్డి గూడెం మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నల్లకుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# వికసిత భారత్ నరేంద్ర మోడీ లక్ష్యం



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. సమావేశానికి బిజెపి పార్టీ జనగాం జిల్లా కార్యదర్శి మోడపెల్లి సోమన్న, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రపంచ అగ్ర దేశాలకు దీటుగా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. బిజెపి చేపట్టిన సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందాని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలను అమలు చేయలేని హామీలను ప్రజలు నమ్మడం లేదని ఇప్పుడు ప్రకటించిన ఎన్నికల్లో ఫలితాలు దీనికి నిదర్శనం అని. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన ఉచిత పథకాలు ఎన్ని గ్యారెంటీలు ప్రకటించిన ప్రజలు బిజెపి పార్టీకి మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పట్టం కడతారని తెలిపారు . సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్నికల త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసల శ్రీమాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, భాగాల నవీన్ రెడ్డి, నరసింహ చారి, ఉప్పల్ రెడ్డి, భాస్కర్, తదితరులు, పాల్గొన్నారు

# పోచారం మున్సిపాలిటీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు




పోచారం నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘాట్కేసార్ మండల్, పోచారం మున్సిపాలిటీ పరిధిలో పాస్టర్స్ చర్చెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీ పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కమిటీకి ప్రెసిడెంట్ గా బిషప్ ధనరాజ్ కోట, వైస్ ప్రెసిడెంట్ గా రెవరెండ్, ఈవెంట్స్ పాల్ సెక్రెటరీగా రెవరెండ్ దేవేంద్రప్ప, ట్రెజరీగా రెవరెండ్ జోసఫ్ మాచర్ల, జయంట్ సెక్రటరీ గా రెవరెండ్ ఇజ్రాయిల్, కమిటీ అడ్వైజర్లుగా రెవరెండ్ నోవా నాగులపల్లి, రెవరెండ్ సాంసన్ రెవరెండ్ కాంతారావు గా ఎన్నిక చేయడమైనది. ఈ కార్యక్రమంలో, పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్స్, ఘట్కేసర్ మండల సంబంధించిన పాస్టర్లు పాల్గొన్నారు.

# సినిమా



## అక్కడికి వెళ్తే తిరిగి రావాలనిపించదు.



నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది.సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. తాజాగా ప్రారంభోత్సవాలకు వెళ్లడంపై హనీ చేసిన కామెంట్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వివాహాలకు హాజరవడం కంటే ప్రారంభోత్సవాలకు హాజరయ్యేందుకు ఆసక్తి చూపుతానని హనీ చెప్పింది. దాంతో అందరూ అవాక్ అవుతున్నారు. ఫంక్షన్‌కి వెళ్లేటప్పుడు ఎలాంటి దుస్తులు వేసుకోవాలో తెలియని అయోమయం తరచుగా ఉంటుంది. ఫంక్షన్ కోసం డ్రెస్ ముందుగానే డిజైన్ చేయించుకోవాలి. ఏదైనా వేడుకలు వస్తే ముందుగా ప్లాన్ చేసుకుంటారు. కానీ షాపింగ్ మాల్ ఓపినింగ్స్ కు అలా కాదు కారులో కూర్చొని ప్రారంభోత్సవం చేయబోయే షాపు వివరాలు తెలుసుకుంటా అని చెప్పుకొచ్చింది.ఓపెనింగ్స్ నేను చాలా ఎంజాయ్ చేస్తా.. మన కోసం ఎదురుచూసే జనాలను చూడటం , వారి ప్రేమను పొందడం నాకు చాలా ఇష్టం. మేము ప్రారంభించబోయే దుకాణం ఒక వ్యక్తి జీవితానికి సంబంధించినది. వెల్ కమ్ చెబుతూ ఆయన ప్రారంభించే సంస్థకు మమ్మల్ని ఆహ్వానించడం ఓ విశేషం. నాకు ఆ వైబ్ అంటే చాలా ఇష్టం. కానీ అందరితో కలిసి పెళ్లికి వెళ్లడం నాకు చాలా కష్టం. అవార్డు షోకి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నాను. అయితే ప్రారంభోత్సవానికి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి తిరిగి రావాలని నాకు అనిపించదు అని చెప్పుకొచ్చింది హనీ రోజ్. ఇప్పుడు ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# తలనొప్పికి గోలీలు వేసుకుంటున్నారా?



ఇటీవల కాలంలో ప్రజల జీవన శైలిలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వృత్తిపరమైన ఒత్తిడితో పాటు వ్యక్తిగత కారణాల వల్ల తీవ్ర మానసిక అలసటకు గురవుతున్నారు. ఈ విధమైన జీవనశైలి వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీసింది. ఇందులో తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్య. ఇది ఏ వయస్సులోనైనా సంభవించవచ్చు. ఇది కొందరిలో ఎక్కువగా కనిపిస్తే.. మరికొందరిలో అప్పుడప్పుడు రావచ్చు. కానీ ఈ నొప్పి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతుంది. దీనికి ఒత్తిడి, పెరిగిన ఆందోళన, అలసట, అధిక పని, చెడు అలవాట్లు వంటి అనేక కారణాలు ఉండవచ్చు. కొన్నిసార్లు కారణం లేకుండా కూడా రావచ్చు.కానీ చాలా మంది తలనొప్పి వచ్చినప్పుడు నొప్పి నివారణకు మాత్రలు తీసుకుంటారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అలాగే ఈ పెయిన్ రిలీవర్ మాత్రలు వివిధ దుష్ప్రభావాలను కలిగిస్తాయి. మీరు కూడా ఈ రకమైన సమస్యను ఎదుర్కొంటుంటే తలనొప్పిని తగ్గించుకోవడానికి మాత్రలు వేసుకునే బదులు, ఈ కింది ప్రత్యేకమైన హెూం రెమెడీస్ ప్రయత్నించవచ్చు. తద్వారా నొప్పి సమస్యను దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

హైడ్రేటెడ్‌గా ఉండండి- తలనొప్పికి ఒక సాధారణ కారణం డీహైడ్రేషన్. రోజూ కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. తలనొప్పిని కూడా తగ్గిస్తుంది.యోగా %-% ధ్యానం

మానసిక ఆరోగ్యానికి యోగా %-% ధ్యానం చాలా మంచిది. ఇది సాధారణ రోజుల్లో కూడా చేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా తలనొప్పిని దూరం చేసుకోవచ్చు.

నట్స్ తినాలి- ఇవి మానసిక ఆరోగ్యానికి కూడా మంచిదని నిపుణులు భావిస్తారు. వాల్ నట్స్, బాదం, జీడిపప్పు తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. ఎందుకంటే వాటిలో మంచి మెగ్నీషియం ఉంటుంది. ఇది తలనొప్పిని దూరం చేస్తుంది.

అల్లం టీ-అల్లం టీ తాగడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది తలనొప్పిని తగ్గిస్తుంది. చాలా మందికి అల్లం టీ మానసిక నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.

తగినంత విశ్రాంతి-మీకు తరచుగా తలనొప్పి వస్తుంటే మాత్రం తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది మనస్సు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది. కాబట్టి బాగా నిద్రపోవడానికి ప్రయత్నించాలి

# రతన్ టాటా 10,000 కోట్ల ఆస్తిలో వంట మనిషితో పాటు కుక్కకు కూడా వాటా..!



రతన్ టాటా రాసిన వీలునామాకు సంబంధించిన వాస్తవాలు కొద్దికొద్దిగా బయటకు వస్తున్నాయి. లక్షల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని వదిలిపెట్టాడు. రూ. 10,000 కోట్ల వ్యక్తిగత సంపదతో అక్టోబర్ 9న ఆయన ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. తన వ్యక్తిగత జీవితంలో చాలా సింప్లిసిటీని అలవర్చుకున్న రతన్ టాటా ఎప్పుడూ తన ఉద్యోగులను బాగా చూసుకునేవాడు. మరణంలోనూ తన బంధువులను మరచిపోలేదు. అతను తన ప్రియమైన కుక్కను సైతం మరచిపోలేదు.టిటో కుక్క, వంట మనిషికి వాటా

రతన్ టాటాకు కుక్కలంటే చాలా ఇష్టం. ముఖ్యంగా, అతను టిటో అనే జర్మన్ షెపర్డ్ కుక్కతో విడదీయరాని సంబంధం ఉంది. తన పెంపుడు జంతువులలో కుక్కకు టిటో అని పేరు పెట్టారు. తన వీలునామాలో కుక్క సంక్షేమం గురించి రాసుకున్నారు రతన్ టాటా. తన మరణానంతరం టిటోను బాగా చూసుకోవాలి.. వంట మనిషిగా పని చేసే రాజన్ షాకు ఆ బాధ్యతను అప్పగించారు. ఇందుకోసం రతన్ టాటా తన ఆస్తిలో కొంత భాగాన్ని రాజన్ షాకు కట్టబెట్టారు.రతన్ టాటా తన వ్యక్తిగత జీవితంలో చాలా నమ్మకంగా ఉండే వ్యక్తులలో బట్లర్ సుబ్బయ్య ఒకరు. అతను మూడు దశాబ్దాలుగా టాటాలో ఉన్నారు. టాటా సుబ్బయ్యను తన కుటుంబ సభ్యుడిగా భావించారు. వెయిట్రెస్‌గా పనిచేస్తున్న సుబ్బయ్యకు డిజైనర్ బట్టలు టాటా ఇచ్చేవారు. ఇప్పుడు చనిపోయే ముందు రాసిన వీలునామాలో బట్లర్ కూడా సుబ్బయ్య పేరు చెప్పి ఆస్తిలో వాటా ఇచ్చినట్లు తెలిసింది.శంతను నాయుడు పేరు చాలా మంది విని ఉండవచ్చు. గత కొన్నేళ్లుగా రతన్ టాటాతో ఎప్పుడూ ఉండే అబ్బాయి. ఆయన వ్యక్తిగతంగా టాటా సంక్షేమాన్ని చూసేవారు. రతన్ టాటా మరణానికి ముందు తన సొంత వ్యాపారానికి ఇచ్చిన రుణాన్ని మాఫీ చేశారు. ఇప్పుడు ఆస్తిలో కూడా కొంత వాటా రాసిచ్చినట్లు చెబుతున్నారు. రతన్ టాటా సంపదలో ఎక్కువ భాగం స్టాక్స్, రియల్ ఎస్టేట్‌లో ఉంది. అతని సంపద రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్‌కు బదిలీ చేస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో కొంత భాగాన్ని సుబ్బయ్య, శంతను, రాజన్ మొదలైన వారికి ఇవ్వవచ్చు. ఎవరికి ఏది, ఎంత మొత్తం లభిస్తుందో ప్రస్తుతానికి తెలియరాలేదు.

ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. టాటా ట్రస్ట్‌ల ప్రస్తుత అధిపతి నోయెల్ టాటా, అతని కుటుంబ సభ్యుల పేర్లను రతన్ తన వీలునామాలో పేర్కొనలేదు. నోయెల్ టాటా రతన్ టాటా తండ్రి రెండవ భార్య సిమోన్ కుమారుడు. అతనికి ముగ్గురు పిల్లలు. వీరంతా కూడా టాటా గ్రూప్‌కు చెందిన వివిధ వ్యాపారాలకు అనుబంధంగా ఉన్నారు.

# రింకూ సింగ్‌కు మరో లక్కీ ఛాన్స్?



ఈ మధ్య రింకూ సింగ్‌కు లక్ బాగా కలిసోస్తుంది. ఇటీవల, %ఖఖ=% అతనిని 13 కోట్ల రూపాయల భారీ ధరకు రిటైన్ చేసుకున్న సంగతి తెలిసిందే. రింకూ సింగ్ %ఖఖ=% కొత్త కెప్టెన్ కావచ్చు అని వార్తలు వస్తున్నాయి. గత ఐపీఎల్ సీజన్లో కెప్టెన్‌గా ఉన్న అయ్యర్‌ను ఈసారి రిటైన్ చేసుకోలేదు. ఇప్పుడు అయ్యర్ స్థానంలో రింకూకి నాయకత్వం అప్పగించవచ్చని సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతుంది.కోల్‌కతా నైట్ రైడర్స్ తమ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను రిటైన్ చేయలేదు. కేకేఆర్ శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలోనే చాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు అయ్యర్ తప్పుకోవడంతో, తదుపరి కెప్టెన్ ఎవరన్నది మేనేజ్‌మెంట్ ముందున్న పెద్ద ప్రశ్న మరియు రింకూ సింగ్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రింకూ సింగ్ %ఖఖ=% కెప్టెన్‌గా ఉంటాడా అనే మరో ప్రశ్న కూడా లేవనెత్తుతుంది.

రింకూ సింగ్‌కు కెప్టెన్సీ లక్షణాలు ఉన్నాయా? రింకూ సింగ్ చాలా కాలంగా దేశవాళీ క్రికెట్‌లో ఆడుతున్నాడు. ఇప్పుడు అతను ఐపిఎల్ మరియు టీమ్ ఇండియా రెండింటిలోనూ మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. రింకూ మ్యాగ్జిమమ్ ప్రెజర్ ఉన్న మ్యాచ్ ఫినిషర్ అని, ఒత్తిడిని తట్టుకునే సత్తా తనకు ఉందని రింకూ నిరూపించుకున్నాడు. కాబట్టి రింకూ సింగ్ కెప్టెన్‌గా రాణించగలడు. రింకూ %ఖ్రూ ం%20 లీగ్‌లో మీరట్ మావెరిక్స్‌కు కూడా కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ టీమ్ ఛాంపియన్‌గా నిలిచింది.రింకు సింగ్ చాలా కాలంగా %ఖఖ=%లో ఉన్నాడు, అందువల్ల అతనికి జట్టు మేనేజ్‌మెంట్ గురించి బాగా తెలుసు. అతనికి జట్టులోని ప్రతి ఆటగాడి గురించి తెలుసు. అందరితో మంచి ర్యాపో కూడా రింకూ సింగ్‌కు ఉంది. ఏ ఆటగాడినైనా కెప్టెన్‌గా చేయడానికి ముందు జట్టు ఈ లక్షణాల కోసం చూస్తుంది. రింకూ ఈ లక్షణాలు ఉన్నాయని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. %ఖఖ=% నిజంగా రింకూ సింగ్‌ను కెప్టెన్‌గా చేస్తుందా లేదా అనేది చూడాలి

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..